సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది**: **05/08/2019**

## ఓఝర్ మర్చంట్స్ సహకార బ్యాంకు లిమిటెడ్, ఓఝర్, జిల్లా- నాసిక్, మహారాష్ట్ర – జరిమానా విధింపు

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించే విధంగా) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) క్రింద ప్రదానం చేసిన అధికారాలను వినియోగించుకొని, ఓఝర్ మర్చంట్స్ సహకార బ్యాంకు లిమిటెడ్, ఓఝర్, జిల్లా- నాసిక్, మహారాష్ట్ర పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹4.00 (నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా విధించింది. డైరెక్టర్ సంబంధిత రుణాలు మరియు సహకార బ్యాంకుల ద్వారా డివిడెండ్ ప్రకటించడం పై భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన ఆదేశాలు/సూచనలు/మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు, ఈ జరిమానా విధించబడింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన షో-కాజ్ నోటీసు (SCN) కు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖిత పూర్వక సమాధానాన్ని సమర్పించింది. కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరిమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/345**